రాగం : మోహన		రచన :
తాళం :		సంగీతం :
		గానం :

# 175. మోహన మెడ్లీ

ప॥ అదె చూడరే మోహన రూపం

అదె చూడరే మోహన రూపం

పది కోట్లుగల భావజ రూపం

అదె చూడరే మోహన రూపం

చ॥1 వెలయగ పదారు వేల మగువలను

అలమిన ఘన మోహన రూపం

వెలయగ పదారు వేల మగువలను

అలమిన ఘన మోహన రూపం

వలచిన నంద వ్రజము గొల్లెతల

వలచిన నంద వ్రజము గొల్లెతల

కులుకు చూపులకు కురియగు రూపం

అదె చూడరే మోహన రూపం

ప॥ చేరి యశోదకు శిశువితడు....

చేరి యశోదకు శిశువితడు

ధారుణి బ్రహ్మకు తండ్రియునితడు

చేరి యశోదకు శిశువితడు

ధారుణి బ్రహ్మకు తండ్రియునితడు

చేరి యశోదకు శిశువితడు....

చ॥1 సొలసి చూచినను సూర్యచంద్రులను

లలివెద జల్లెడు లక్ష్మణుడు

సొలసి చూచినను సూర్యచంద్రులను

లలివెద జల్లెడు లక్ష్మణుడు

నిలిచిన నిలువున నిఖిల దేవతల

నిలిచిన నిలువున నిఖిల దేవతల

కలిగించు సురల గనివో ఇతడు

చేరి యశోదకు శిశువితడు

ధారుణి బ్రహ్మకు తండ్రియునితడు

చేరి యశోదకు శిశువితడు....

ప॥ పొడగంటిమయ్యా మిమ్ము పురుషోత్తమ - మమ్ము
నెడయకవయ్య కోనేటి రాయడ
పొడగంటిమయ్యా మిమ్ము పురుషోత్తమ - మమ్ము
నెడయకవయ్య కోనేటి రాయడ

చ॥1 చెడనీక బ్రతికించే సిద్ధ మంత్రమా
ఓం నమో వేంకటేశాయ - ఓం నమో వేంకటేశాయ
ఓం నమో వేంకటేశాయ - ఓం నమో వేంకటేశాయ
చెడనీక బ్రతికించే సిద్ధ మంత్రమా
రోగాలడచి రక్షించే దివ్యౌషధమా
బడి బాయక తిరిగే ప్రాణ బంధుడా
బడి బాయక తిరిగే ప్రాణ బంధుడా
మమ్ము గడియించి నట్టి శ్రీ వేంకటనాథుడ
పొడగంటిమయ్యా మిమ్ము పురుషోత్తమ - మమ్ము
నెడయకవయ్య కోనేటి రాయడ
పొడగంటిమయ్యా మిమ్ము పురుషోత్తమ
పురుషోత్తమ.... పురుషోత్తమ....